మాట్లాడుతున్న రవీందర్‌రావు

విద్య ఉపాధి కల్పించాలి

శాసన మండలిలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, మార్చి 26: విద్య ఉపాధి కల్పించాలని ఎమ్మెల్సీ తక్కళ్ల పల్లి రవీందర్ అన్నారు. శాసన మండలిలో బుధవారం ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం అనేది ప్రధానమైనదని, నైపుణ్యాలను పెంచేలా విద్యాబోధన ఉండాలని, టీచర్లు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కల్పించేలా బోధన ఉండాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు, ఐఏఎస్‌లతో సలహాలు, సూచనలు తీసుకుని విద్యలో సమూల మార్పులు తీసుకు రావాలన్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థులు చెడు అలవాట్లకు లోనవుతున్నారని, వారిపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించేలా ప్రభుత్వం చూడాలన్నారు. ప్రస్తుత అవసరాలకే కాకుండా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని విద్యలో ప్రభుత్వం మార్పును తీసుకు రావాలన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందించాలని, జీతం తీసుకునే ప్రతి అధికారి సమాజ అభివృద్ధికి పాటుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికీ స్వయం ఉపాధి కల్పించే విద్యను కల్పించాలన్నారు. అధికారంలో ప్రభుత్వాలు పాఠశాల, కళాశాలలో యువతకు కౌన్సెలింగ్, శిక్షణ తరగతులు నిర్వహించి మంచిమార్గం వైపు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం అందించే విద్యను వ్యక్తిత్వ వికాసం, నలుగురికి విజ్ఞానం అందించేలా అనుభవాలు పంచేలా సిద్ధం చేయాలని సూచించారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టు, తొర్రూర్
O.S. No. 374/2021
Between:
శ్రీ కేతవరపు అశోక్ కుమార్, తండ్రి: కీ.శే. సత్యనారాయణ, వయస్సు: 36 సం||లు, వృత్తి: ఉద్యోగి, R/o 7-147/4, సంజీవ నగర్‌కాలనీ, పేగడాలి, విశాఖపట్నం టౌన్ & డిస్ట్రిక్ట్ ...వాది
మరియు
రాసా @ రచ్చ ఉమేష్, తండ్రి: ఉప్పలయ్య, వయస్సు: 28 సం||లు, వృత్తి: వ్యాపారం, R/o 3-64, గ్రా|| రావిరాల, మం|| నెల్లికుదురు, జి|| మహబూబాబాద్. ...ప్రతివాది
నోటీస్
టూ, శ్రీ రాసా @ రచ్చ ఉమేష్, తండ్రి: ఉప్పలయ్య, నివాసం: 3-64, గ్రా|| రావిరాల, మం|| నెల్లికుదురు, జి|| మహబూబాబాద్. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ శ్రీ కేతవరపు అశోక్‌కుమార్ గారు మీ పైన మీద తెలిపిన కోర్టులో సివిల్ దావా వేసి ఉన్నారు. అట్టి కేసు నెం. O.S.No. 374/2021 ఇట్టి విషయంలో కోర్టు ద్వారా మీకు నోటీస్, సమన్స్ మీ హాజరు కొరకు పంపియున్నారు. కాని మీరు ఇంటి వద్ద లేరు అని మీ ఇంటికి తాళం వేసి ఉంది అని వాపస్ రావడం జరిగింది. కావున ఈ యొక్క పేపర్ ప్రకటన/నోటీస్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా దివి. 2-4-2025 రోజున అట్టి కేసు మీ హాజరు కొరకు వాయిదా పడి ఉన్నది. కావున మీరు ఉ|| 10.30 ని.లకు మీరు ప్రత్యక్షంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షంలో కేసు విచారణ జరుపబడును. ఇట్టి నోటీస్ కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇవ్వనైనది.
తేదీ. 26-3-2025
ఇట్లు: **మాతంగి రమేష్‌బాబు, అత్తె నాగరాజు**
అడ్వకేట్స్, హన్మకొండ. సెల్:8500582419

ప్రజలు లేని ప్రజావేదిక

- అధికారులు కూడా తక్కువ మందే హాజరు
- ఉపాధి పనుల్లో అవకతవకలు
- రూ.లక్షా 52వేల 910 అవినీతి
- ఏపీవోపై డీఆర్‌డీవో ఆగ్రహం

నెల్లికుదురు, మార్చి 26: మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనుల్లో రూ.లక్షా 52వేల 910 అవినీతి జరిగినట్లు డీఆర్‌డీవో మధుసూదన్ రాజు తెలిపారు. మండలంలో ఉపాధి పనుల నిర్వహణపై ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. ఉన్నతాధికారులు, ఉపాధి ఫీల్డ్ ఆఫీసర్లు, తనిఖీ బృందం తప్ప ప్రజలు లేరు. నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు హాజరు కావాల్సి ఉండగా, చాలామంది గ్రామ ప్రత్యేకాధికారులు హాజరుకాలేదు. గ్రామ పంచాయతీల వారీగా ఆయా గ్రామాల్లో చేసిన ఉపాధి పనులపై తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీ నివేదికను ప్రజావేదికలో వివరించారు. సంతకాలు లేకుండానే చెల్లింపులు జరిగాయని, మస్టర్ ఒకరి పేరు, చెల్లింపులు మరొకరి పేర జరిగాయని, పనులు చేసిన చోట నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయలేదని, మస్టర్ నిర్వహణ సరిగా లేదని,

ప్రజావేదికలో ప్రజలు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

ఉపాధి పనుల ప్రజావేదికలో అధికారులు

నర్సరీల్లో బ్యాగ్‌లు క్లీనింగ్ చేయకుండానే చెల్లింపులు జరిగినట్లు తనిఖీ బృందం దృష్టికి వచ్చినట్లు నివేదిక ఇచ్చారు. పనులు చేయకుండానే మస్టర్‌లో పేర్లు నమోదు చేయడం, నకిలీ చెల్లింపులు, నాటిన మొక్కల సంరక్షణ లేక ఎండిపోయి డబ్బులు వృథా అయినట్లు, తనిఖీ బృందానికి పనుల నిర్వహణ రికార్డులు సమర్పించకపోవడం, కొలతల్లో తేడా, సంతకాలు లేకుండానే చెల్లింపులు చేయడం, ఆధార్ అనుసంధానం లేకుండానే చెల్లింపులు, గ్రామసభ తీర్మాణాలు లేకుండానే పనుల నిర్వహణ, సోషల్ ఆడిట్ డబ్బులు చెల్లించకపోవడం, ఎంపీడీవో, ఏపీవోల సంతకాలు లేకుండానే చెల్లింపులు తదితర అవకతవకలు ప్రజావేదికలో వెల్లడైంది. డీఆర్‌డీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 36 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 2023, ఏప్రిల్ 1 నుంచి 2024, మార్చి 31 వరకు రూ.10.22కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.3.32కోట్లు మొత్తం రూ.13.54కోట్ల వ్యయంతో చేసిన పనుల్లో రూ.లక్షా 52వేల 910 అవినీతి జరిగినట్లు ప్రజావేదికలో వెల్లడించారు. గ్రామాల వారీగా జరిమానా విధించినట్లు తెలిపారు. సదరు ఫెనాల్టీలలే రూ.1.52 లక్షలు అయ్యిందని, వాటిని ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు బాధ్యుల నుంచి రికవరీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని బంజరలో అత్యధికంగా రూ. 26,482 అవినీతి జరగ్గా ఇనుగుర్తి మండలం మీట్యాతండాలో ఎలాంటి అవినీతి జరగకుండా పనులు జరిగినట్లు తెలిపారు. పనులు చేయకుండా చెల్లింపులు, నకిలీ చెల్లింపులు, నోటీసు బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తదితర ఆరోపణలు వెల్లువెత్తుతుంటే 'ఏం చేస్తున్నావ్?' అంటూ ఏపీవో మాధవిపై డీఆర్‌డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో బాలరాజు, ఎస్‌ఆర్‌పీ కొమ్మయ్య, డీవీసీ మన్‌మోహన్‌రెడ్డి, ఎంపీవో మాధవి పాల్గొన్నారు.

పోలీసులు అంకితభావంతో పనిచేయాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, మార్చి 26 : పోలీసులు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం ఎస్పీ హెడ్ క్వార్టర్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బందికి మాస్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో మూడో రైల్వే లైన్ పనుల్లో భాగంగా బ్రిడ్జి నిర్మించేందుకు అండర్ గ్రౌండ్ వైపు వెళ్లే వాహనాలను రెండు నెలలుగా బంద్ చేసినట్లు తెలిపారు. పట్టణంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా విధులు నిర్వర్తించిన ట్రాఫిక్ పోలీసులు, సిబ్బందిని అభినందించారు. ప్రస్తుతం వేసవి దృష్ట్యా వీలైనంత వరకు నీడలో ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ట్రాఫిక్ పోలీసులను డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, ఆర్ఐలు అనిల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు. కాగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్ (1992 బ్యాచ్)గా విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన రమేష్ బుధవారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు ఎస్పీ అభినందనలు తెలిపారు.

'స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సిగ్గుచేటు'

బయ్యారం, మార్చి 26: తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేసేందుకు హైదరాబాద్ వేదికగా అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ యువజన అభివృద్ధి, పర్యాటక, సంస్కృతి కార్యదర్శి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సిగ్గుచేటు అని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకే పద్మ విమర్శించారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అమ్మాయిలపై అత్యాచారాలు,


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న పీవోడబ్ల్యూ నాయకురాలు పద్మ

పిల్లలపై మానభంగాలు, మహిళలపై దాడులు జరుగుతున్నా రాష్ట్రంలోని కాగ్రెస్ ప్రభుత్వం పటించుకోవటం లేదని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు స్త్రీలు అంగడి సరుకుగా మార్చి నగ్న ప్రదర్శనలు చేయించడం సరికాదన్నారు. అందాల పోటీల పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప ప్రజలకు ఉపయోగం లేదన్నారు. అందాల పోటీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యువకులకు ఉపాధి కల్పిస్తూ పంటలకు గిట్టుబాటు ధర, ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం, అధ్యాపకులు, రైతుల ఆత్మహత్యలు, నివారణ కోసం కృషి చేయాలన్నారు. పీవోడబ్ల్యూ నాయకులు తుడుం అనురాధ, బొల్లం సోమక్క, గోమతి, ధనమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నర్సింహులపేట, మార్చి 26: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని హరిత సేన రాష్ట్ర కోఆర్డినేటర్ గుర్రపల్లి సతీశ్ అన్నారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మొక్కలు నాటారు. రాజ్యసభ మాజీ సభ్యుడు జోగినపల్లి సంతోశ్ కుమార్ గ్రీన్ చాలెంజ్‌లో నియోజకవర్గ హరిత సేవ ఇన్‌చార్జి మంచాల శ్రీశైలంను ఎంపిక చేశారు. హరిత సేన జిల్లా ఇన్‌చార్జి ఈసంపల్లి అనిల్‌కుమార్, పాలకుర్తి నియోజకవర్గ సేవ ఇన్‌చార్జి రాంబాబు, వీరన్న, విష్ణు, కిరణ్, కృష్ణ, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

మొక్కలు నాటుతున్న సతీశ్, నాయకులు

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

దంతాలపల్లి, మార్చి 26: విద్యుత్ ప్రమాదాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని వేములపల్లి శివారు పంతులుతండాలో విద్యుత్ శాఖ పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫ్యూజుల్లో సమస్యలు వస్తే సిబ్బందితో మాత్రమే చేయించాలన్నారు. ఓవర్‌లోడ్ లేకుండా నూతన ట్రాన్స్‌ఫార్మర్లను తండాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న ఏఈ ప్రవీణ్‌కుమార్

బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

దంతాలపల్లి, మార్చి 25: బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యపేట జిల్లా తూర్పుగూడెంకు చెందిన గుండగాని శ్రీకాంత్ మండలంలోని నిదానపురంలో బంధువుల ఇంటికి వచ్చి తన బైక్‌పై తిరిగి బయల్దేరాడు. పంతులుతండా వద్ద రామానుజపురం నుంచి వస్తున్న మరో వ్యక్తి బైక్‌పై వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీకాంత్‌కు తీవ్రగాయాలు కాగా, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతున్నారు.

గంజాయి తాగుతున్న వ్యక్తిపై కేసు

బయ్యారం, మార్చి 26: గంజాయి తాగుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవికుమార్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి గంజాయి తాగుతున్నట్లు సమాచారం రావటంతో ఎస్సై తిరుపతి అతడి ఇంటికి వెళ్లి పరీక్షలు చేయగా సేవిస్తున్నట్లు తేలడంతో కేసు నమోదు చేశారు. మహబుబాబాద్‌కు చెందిన ఓ గుర్తుతెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు చెప్పాడని పేర్కొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 26 : వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల అన్నారు. బుధవారం పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులతో క్రాప్ బుకింగ్, రైతుబంధు, రైతుబీమా, పీఎం కిసాన్ సమ్మాన్ పథకాలపై సమీక్ష నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పథకాలపై సందేహాలు వెంటనే నివృత్తి చేయాలని సూచించారు. ఏడీఏ శ్రీనివాస్, విజయ్ చందర్, ఏవోలు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరి రిమాండ్

తొర్రూరు/ నెల్లికుదురు, మార్చి 26: బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరిని అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై మాదిరెడ్డి రవళి తెలిపారు. నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లికి చెందిన పెరుమాండ్ల సత్తమ్మ, తొర్రూరు మండలం అమ్మాపురానికి చెందిన గుంటుక యాకయ్య గుడుంబా దాడుల్లో పట్టుబడి గతంలో ఆయా మండలాల తహసీల్దార్ల ఎదుట బైండోర్ చేశారు. బైండోవర్ ఉల్లంఘించి గుడుంబా అమ్మకాలు చేస్తుండగా వారిద్దరిపై బ్రిచ్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి ఖమ్మం జైలులో రిమాండ్ చేసినట్లు వివరించారు. ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ బీ.మధుకర్‌రావు, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, జీ.సంపత్ తెలిపారు.

ఇద్దరిని ఖమ్మం జైలులో రిమాండ్ చేస్తున్న ఎక్సైజ్ ఎస్సై రవళి

కేటీఆర్ సేన పట్టణ అధ్యక్షుడిగా శ్రీకాంత్

కేసముద్రం, మార్చి 26: కేటీఆర్ సేన పట్టణ అధ్యక్షుడిగా సిరికొండ శ్రీకాంత్‌ను నియమించినట్లు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటేనే తెలంగాణకు లబ్ధి చేకూరుతుందని, బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీకాంత్ పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలకు వంటపాత్రల పంపిణీ

మరిపెడ, మార్చి 26: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట పాత్రలను తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో విజయ, ఎంఈవో అనితాదేవి బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని 38 పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ప్రకారం 10, 20, 30, 50 కేజీల గిన్నెలు ఒక్కొక్కటి చొప్పున, 5కేజీల గిన్నెలు మూడు, స్టీల్ డబ్బాలు 5, స్టీల్ బకెట్స్ 3, స్టీల్ గంటెలు 3, సాంబారు గంటెలు 2, అన్నం కలిపే పెద్ద గంటె ఒకటి చొప్పున అందజేశారు.


వంట పాత్రలు అందజేస్తున్న అధికారులు

ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

మరిపెడ, మార్చి 26: ఆత్మహత్యలకు పాల్పడొద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. ఆత్మహత్యల నివారణ కమిటీ, సైకాలజిస్టుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలు, బ్రోచర్లను సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై సతీష్‌గౌడ్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డాక్టర్ అశోక్ పదేళ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ, ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. సూరత్ తెలంగాణ ఉద్యమకారుడు మచ్చ వీరన్న, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఆడెపు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐ

ఉపాధి హామీ ఏపీవోను బదిలీ చేయాలి

మరిపెడ, మార్చి 26: అవకతవకలకు పాల్పడుతున్న ఉపాధి హామీ ఏపీవో మంగమ్మను బదిలీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం డీఆర్‌డీవోకు వినతిపత్రం అందజేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో చేసిన అవినీతి, అవకతవకలు ఇటీవల భారీగా బయటపడిందని పేర్కొన్నారు. సాధారణ బదిలీల్లో అందరూ ఏపీవోలు నాలుగైదేళ్లకు బదిలీ అవుతుండగా, మరిపెడ ఏపీవో మాత్రం సొంత మండలమైన ఇక్కడే పదమూడేళ్లుగా పనిచేస్తున్నట్లు వివరించారు. తక్షణమే ఏపీవోను బదిలీ చేయాలని కోరారు.

తొర్రూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

తొర్రూరు, మార్చి 26: తొర్రూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికల్లో అధ్యక్షుడిగా అలినేని ముకుందరావు, ప్రధాన కార్యదర్శిగా మైలపాక అశోక్, ఉపాధ్యక్షుడిగా ఆర్కే ఘనపురం, సహాయ కార్యదర్శిగా మిడతపల్లి ఎల్లేశ్, ట్రెజరర్ నాగరాజు మాదగాని, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా పల్లవి ఎన్నికయ్యారు. అంతర్గత కమిటీ సభ్యులుగా బాషిపంగు వెంకటేశ్వర్లు, జెల్లా భాస్కర్, మహిళా సభ్యురాలిగా విజయ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు బండపల్లి వెంకన్న, తొనుకునూరి సైదులు ఫలితాలు ప్రకటించారు.

పురుగులమందు తాగిన తల్లీ కొడుకు

అపస్మారక స్థితిలో హాస్పిటల్‌లో చేరిన ఇద్దరు

కురవి, మార్చి 26: కొడుకు పురుగుల మందు తాగి బుధవారం ఆత్మహత్య యత్నానికి పాల్పడగా పురుగుల మందు కలిపిన థమ్సప్ తల్లి తాగటంతో అపస్మారక స్థితిలోకి వెళ్లి ఇద్దరు మానుకోట ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన కొత్త శేఖర్ పురుగులమందు తాగాడు. థమ్సప్‌లో కలిపి పురుగుల మందు కలిపి ఉండగా దివ్యాంగురాలైన తల్లి కొత్త సరోజ తాగింది. ఇద్దరు అపస్మారక స్థితిలోకి వెళ్లగా ఇంటి పక్కనున్న వారు చూసి వెంటనే ఆటోలో చికిత్స కోసం మానుకోట ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీస్‌ల వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం తెలియదని పేర్కొన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు వెల్లడించలేదు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీఐ భూక్యా రాజేశ్

డోర్నకల్, మార్చి 26: గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రించవచ్చని సీఐ భూక్యా రాజేశ్ అన్నారు. బుధవారం ఉయ్యాలవాడలో 11 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. చోరీల నివారణ, రోడ్డు ప్రమాదంలో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎస్సై వంశీధర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ పాల్గొన్నారు.


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ భూక్యా రాజేశ్

'ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో విఫలం'

కేసముద్రం, మార్చి 26: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. ఆశవర్కర్ల అక్రమ అరెస్టులను నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో ఆశవర్కర్లు నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుత పద్ధతిలో హైదరాబాద్‌లో నిరసన తెలిపేందుకు వెళ్తున్న ఆశవర్కర్లను ఎక్కడికక్కడ నిర్బంధించడం సరికాదన్నారు. ఆశవర్కర్లకు నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశవర్కర్లు రమ, శ్రీలత, అరుణ, లలిత, రాధా, సుజత, కవిత, మహేశ్వరి ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఆశవర్కర్లు

కంప్యూటర్ కాంటాల తనిఖీ

నర్సింహులపేట/పెద్దవంగర, మార్చి 26: రేషన్ డీలర్లు ఉపయోగించే కంప్యూటర్ కాంటాలను జిల్లా తూనికలు, కొలతల అధికారి విజయ్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ తూకంలో తేడాలు రాకుండా ఏటా రేషన్ డీలర్ల కాంటాలు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. డీలర్లు సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో తనిఖీలు చేసిన ఆయన మాట్లాడుతూ కొలతల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోక్సో కేసు నమోదు

డోర్నకల్, మార్చి 26: మండలంలోని ఓ తండాకు చెందిన వ్యక్తిపై బుధవారం పోక్సో కేసు నమోదైంది. సీఐ భూక్యా రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. డోర్నకల్‌లో ఓ తండాకు చెందిన వ్యక్తి బాలికను లైగింక వేధింపులకు గురిచేశాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్ రూరల్, మార్చి 26 : పట్టణంలో గురువారం మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందనిమున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా చేసే గ్రిడ్ పాయింట్ వద్ద పైప్‌లైన్ రిపేర్‌లో ఉందని, వెంటనే మరమ్మతు చేయించి, వెంటనే నీటి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.

రాయితీపై వ్యవసాయ పనిముట్లు

నమస్తే నెట్‌వర్క్, మార్చి 26: సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ పనిముట్లు 50 శాతం సబ్సిడీపై మహిళా రైతులకు ప్రభుత్వం అందించనుంది. ఈమేరకు మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. వాటిలో పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, ట్రాక్టర్ రోటోవేటర్స్, ట్రాక్టర్‌తో ఎరువులు, విత్తనాలు వేసేయంత్రాలు, ట్రాక్టర్‌తో నడిచే పనిముట్లు కల్టివేటర్లు ఎంబీ ప్లవ్, పవర్ వీడర్, డిస్క్ హారో, వరిగడ్డి చుట్టలు చుట్టే యంత్రాలు ఉన్నట్లు వివరించారు. ఆసక్తి గల మహిళారైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

కేసముద్రం, మార్చి 26: దాడి కేసులో పోలీసులు బుధవారం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. భూక్యారాంతండాకు చెందిన భూక్య బీకోజి-భద్రమ్మ దంపతులు ఐదు రోజుల క్రితం మక్కజొన్నలు తెచ్చి మండలకేంద్రంలోని ఆగె వెంకన్న మిల్లులో ఆరబోశారు. బుధవారం ఉదయం వారు మిల్లుకు వెళ్లగా మక్కజొన్నలు లేకపోవడంతో మిల్లులో అడిగారు. దీంతో వెంకన్న, ఆయన కుమారుడు నాగరాజు కులం పేరుతో దూషించి, దాడి చేశారని భద్రమ్మ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా, మక్కజొన్నలు దొంగలిస్తారా? అంటూ తమపైనే భద్రమ్మ, బీకోజి దాడి చేశారని వెంకన్న ఫిర్యాదు చేశారు. ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకోగా వెంకన్న, నాగరాజుపై అట్రాసిటీ, భద్రమ్మ, బీకోజీపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

కేసముద్రం, మార్చి 26: విద్యార్థులు క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు రేవైరి రమణారెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా క్యాబినేట్ కో ఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో తాళ్లపూసపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్, షటిల్ తదితర ఆట వస్తువులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఉండే చిరువ్యాపారులకు ఎండ నుంచి రక్షణ కోసం గొడుగులు అందించారు. మాజీ వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు చిర్రయాకాంతంగౌడ్, డాక్టర్ చంద్రశేఖర్, లక్కాకుల సత్యనారాయణ, మారం సమ్మిరెడ్డి, యర్నం శ్రీరాములు, చింత కరుణాకర్ ఉన్నారు.

ఆట వస్తువులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పాస్టర్ మృతిపై విచారణ చేపట్టాలి

కేసముద్రం/కొత్తగూడ, మార్చి 26: పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై విచారణ చేపట్టాలని కోరుతూ బుధవారం మండల పాస్టర్స్ అసోసియేషన్, సీపీఎం, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. హైదరాబాద్‌లో పాస్టర్‌గా చేస్తున్న ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్‌లో అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు. సీబీఐతో విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మునిగె జోసెఫ్ సురేష్, పిల్లి కుమారస్వామి, ఇస్లావత్ రాజు, బనిశెట్టి వెంకటేశ్, చాగంటి కిషన్, కంటిపుడి అరుణ్‌కుమార్, వెంకట్ కన్నా, దండు శ్రీను, పోలెపాక శంకర్ ఉన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా కొత్తగూడలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాట్లాడారు. ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్‌సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్యశంకర్, మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి ప్రభాకర్, విక్రమ్, గుడెల్లి రవి, ఎర్ర రాంచంద్రు, మచ్చ రాజు పాల్గొన్నారు.

టైలరింగ్ కోర్సులు ప్రారంభం

మరిపెడ, మార్చి 26: పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టైలరింగ్‌లో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్ ప్రారంభించేందుకు అవసరమైన కుట్టుమిషన్లు పరిష సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు రిటైర్డ్ టీచర్ పరిష పుల్లయ్య సమకూర్చినట్లు తెలిపారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

చిన్నగూడూరు, మార్చి 26: వేసవి తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీన్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పగటి వేళల్లో ప్రయాణాలు అత్యవసరమైతే తప్పా చేయొద్దన్నారు. వడదెబ్బతో అస్వస్థతకు గురై ప్రాణాపాయం కలుగుతుందన్నారు. తగిన జాగ్రత్తలు పాటించేలా గ్రామాల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీఓ రామారావు, ఎస్సై ఝాన్సీ ఉన్నారు.

ఉద్యమాలపై నిషేధాన్ని ఉపసంహరించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 26 : ఓయూలో ఉద్యమాలు నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయాల విద్యార్థి ఉద్యమాలపై ప్రభుత్వం అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన భావప్రకటన, స్వేచ్ఛా హక్కులను హరించడం సరికాదన్నారు. గౌతమ్, యశ్వంత్, సందీశ్వర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

గార్ల, మార్చి 26: మండలంలోని ఎరువుల దుకాణ దారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. రిజిస్టర్లు, బిల్‌బుక్స్ మెయింటేన్ చేయాలన్నారు. బిల్లులపై రైతు సంతకం తీసుకోవాలన్నారు. షాప్‌లో స్టాక్ బోర్డ్ రైతులకు కనిపించేలా ఉండాలన్నారు. ఏవో రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ప్రమాద బీమా చెక్కు అందజేత

కేసముద్రం, మార్చి 26: మండలంలోని సబ్‌స్టేషన్ తండాకు చెందిన గుగులోత్ వెంకన్న రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా ఎస్‌బీఐ ప్రమాద బీమా నుంచి రూ.20లక్షలను భార్య కల్యాణికి ఎస్‌బీఐ అధికారులు బుధవారం అందించారు. ఎస్‌బీఐ డీజీఎం గన్‌శ్యామ్ సోలంకి మాట్లాడుతూ వెంకన్న రూ.వెయ్యి చెల్లించి ప్రమాద బీమా చేయగా, ఆయన ప్రమాదవశాత్తు మృతిచెందడంతో రూ.20లక్షల చెక్కు నామినీగా ఉన్న భార్యకు అందించినట్లు తెలిపారు. ఆర్ఎం అబ్దుల్ రహీం, బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, ఇన్సూరెన్స్ మేనేజర్ దేవేందర్‌రెడ్డి ఉన్నారు.


చెక్కు అందిస్తున్న ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
jobs Apply Now!
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

CHANGE OF NAME
★I, **KAKAVETI SWARNALATHA** W/o **KAKAVETI BHASKAR,** R/o H.No. 2-10-361/1/4/101, Teachers Colony, Phase-II, Waddepally, Hanamkonda. T.G. Have changed my name from **KAKAVETI BHARGAVI** W/o **KAKAVETI BHASKAR** to **KAKAVETI SWARNALATHA W/o. KAKAVETI BHASKAR** for all purposes.
NTW-000

LOST OF DOCUMENT
I, **Vasumathi Nyalakonda, W/o Late N.Manikya Rao,** Aged: 71 Yrs, R/o 5-11-178/D/6, Swapnalok Complex, Naimnagar, Hanamkonda, Hanumakonda Dist., Giving paper advertisement in Related to Lost of Original Link Sale Deed No. 4731/1994 pertains to Open Plot No 2 in SY No. 59, Admeasuring 555.55 Sq.Yds at rekurthi Village, Karimnagar Dist. Lost document on 23-03-2025 near excise colony, Hanamkonda. If any body finds my above said sale deed, Pls
Call: 8099257551

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565